


ఎడమ చేత్తో పట్టుకున్న విసనకర్రతో చిన్నగా విసురుకుంటూ, కుడిచేత గావంచాతో మ్మొహం తుడుచుకుంటూ.. కూర్చున్నారు శాస్త్రిగారు – గడపలో మంచమ్మీద.

"ఉదయం తొమ్మిదింటికే యేఁవిటండీ యెండ యింతలా మండి పోతోంది" అంటూ భర్త దగ్గరగా వచ్చి నిల్చున్న భ్రమరాంబగారు, అంతలోనే యేదో గుర్తొచ్చినట్టు "అన్నట్టూ.. యీ వేళ బుధవారం గదండీ. బుగతగారింటికి వెళ్ళారా, పసుపు దంచటాన్కి ముహూర్తం చెప్తామన్నారుగా యీవేళ..." అని గుర్తు జేసిందామె!

"పెళ్ళికి ముహూర్తం గట్టించాం గదుటే? పెళ్ళి నిర్విఘ్నంగా జరగటానికి ముహూర్తం నిర్ణయించామంటే... మరి పెళ్ళికి సంబంధించిన చిన్నచిన్న అనుబంధ కార్యక్రమాలన్నీ ఆ ముహూర్త ప్రభావంగా జరిగిపోతాయి. అంతే! మళ్ళీ వాటికి వేరే ముహూర్త మక్ఖర్లా!! పసుపు దంచటానికో ముహూర్తం, శుభలేఖలు అచ్చువేయటానికో ముహూర్తం, అవి బంధు మిత్రులకి పంచటానికో ముహూర్తం చూడక్కర్లా??" విసుగ్గా జవాబిచ్చారు శాస్త్రిగారు.

"యేఁవిటేఁవిటీ? యిదెక్కడి చోద్యమండీ బాబూ! నలుగురూ నడిచినట్టు నడుస్తారా? మీ తిన్నన మీరు చూస్తారా?" అహఁ! కాదూ... చెప్పండీ... మీ తి మీరు చూస్తారా?" అని రెట్టించి ప్రశ్నించారు భ్రమరాంబగారు.

"యేవిటే! రోహిణీ కార్తె యెండలా తెల్లారేసరికి నా మీద మండి పడుతున్నావ్" విసనకర్రతో జోరు విసురుకుంటూ విసుక్కున్నారు శాస్త్రిగారు.

"యేవిటంటారేమిటమ్మా! పెళ్ళి ముహూర్తమంటే మన అమ్మాయి జాతక చక్రం అవతల ఆ అబ్బాయి జాతక చక్రం చూసి, వాటిబట్టి.. వారి కాపురానికి సంబంధించి కడతారు ముహూర్తం. పెళ్ళికి సంబంధించిన కార్యాలన్నీ నిర్విఘ్నంగా సాగాలంటే మంచీ, చెడూ చూసి ప్రారంభిచొద్దండీ? యీ యేర్పాట్లన్నీ సక్రమంగా సాగితే గదా, పెళ్ళి నిర్విఘ్నంగా జరిగేది" అన్నారు భ్రమరాంబగారు.

"పెళ్ళి ముహూర్తం ప్రకారమే అన్నీ నిర్విఘ్నంగా జరిగిపోతాయి లేవోయ్.." అని మళ్ళీ తేల్చి పారేసారు శాస్త్రిగారు విసనకర్ర ఓ ప్రక్క పడేసి, గావంచాతో వీపు తుడుచుకుంటూ.

"బోడిగుండుకీ మోకాలికీ లంకె పెడతారేవిటీ? పెళ్ళి ముహూర్తం పెళ్ళిది. మిగతా పనుల ముహూర్తం మిగతా వాటిదీ..." అని నిర్ధారించేరు భ్రమరాంబగారు, మంచమ్మీది విసనకర్ర అందుకొని.

"అసలా.. ముహూర్తవంటే అర్థ వేమిటి చెప్పు?" ప్రశ్నించారు శాస్త్రిగారు.

"పదాలకు భావార్థాలు చెప్పటానికి నేనేమి ఆంధ్రమూ, అమరకోశమూ ఔపోసన పట్టలేదు. వానాకాలం చదువు చదివాను. శుద్ధ శ్రోత్రియ వంశంలో పుట్టి పెరిగాను గనకా.. సాంప్రదాయాలంటే... అంతగా కట్టుబడతాను." నిమ్మళంగా భ్రమరాంబగారి జవాబు.

"అయితే, మీదే శుద్ధ శ్రోత్రియ వంశం... మాది కాదా? యేవిటీ నీ ఉద్దేశం? మా వంశం అవధాన్ల వంశం తెలుసుటే...??" కోపంగా, భ్రమరాంబగార్నుండి విసనకర్ర లాక్కొని జోరుగా విసురుతూ కోప్పడ్డారు శాస్త్రిగారు.

వరీనియా

"మీ వంశానికేమన్నానండీ? మా వంశం గూర్చి చెప్పానంతే... లేని పోని కయ్యాలకు కాలుదువ్వుతా రేవిటి??" అని తగువాడారు భ్రమరాంబగారు.

"లేనిపోని కయ్యవేవిటి? మీ వంశం శుద్ధ శ్రోత్రియం అన్నావా లేదా??" శాస్త్రిగారు.

"ఔను... అన్నాను." భ్రమరాంబగారు.

"అద్చాలదా? రాజుగారి పెద్ద భార్య గొప్ప పతివ్రతంటే అర్థం చిన్న భార్య పతివ్రత కానట్టే గదా?" విసనకర్ర మంచం కేసి కొడ్తూ రీజనింగు తీసారు శాస్త్రిగారు.

"గొప్ప తెలివి సంపాదించారు గానీ, యింతకీ పసుపు దంచేందుక్కు ముహూర్తం కట్టించుకొస్తారా లేదా?"

"ముహూర్తం, ముహూర్తం అని శ్లోకం దంచేస్తున్నావుగానీ.. అసలా ముహూర్తమంటే అర్థం చెప్పమన్నానా?"

"అర్థాల దగ్గరే అరంభమయ్యింది కయ్యం. బాబూ! మీకు దండం పెడ్తున్నా. మీ వంశం అవధాన్ల వంశం అనీ వొప్పుకుంటున్నా. చాలా? యిక తవఁరే అర్థాలు సెలవిచ్చి, ఆనక ముహూర్తం పెట్టించుకు రండి.." అన్నారు భ్రమరాంబగారు హాస్యంగా.

"అలారా దారికి. 'ముహూర్తం' అంటే తీరిక సమయం. యే యితరత్రా కార్యక్రమాలూ పెట్టుకోని ఒక ఖాళీ సమయం. ఆ సమయాన్ని యీ పెళ్ళికీ, లేదా యీ పసుపు దంచడాన్కి లేదా మరోదానికి...

ఖలా దేనికో ఒకదానికి కేటాయించాలి అనుకుంటే, ిలా ఆ తీరిక సమయమే ముహూర్తమయి ోతుంది. ఆ ముహూర్తాన, ఆ కేటాయించిన పనే ేస్తాం. అంతే తప్ప, ఫలానా యిన్ని నిమిషాల, యిన్ని సెకండ్లకి గొప్ప ప్రభావముంది. అప్పుడే ార్యం చేసినా జయం అయిపోతుంది అనుకోవటం మూర్ఖం!! ఆ ఫలానా గంటలు, నిమిషాలు, సెకండ్లు ెరెక్టుగా చూపే గడియారమేదీ? పెళ్లి పందిట్లోని మే యిద్దరి గడియారమూ ఒకే కాలం చూపదు. యెవరి గడియారం కొలమానం నీకు?

రాను రాను కాలగమనంలో ఒక్కొటి ఒక్కొరక మైన తంతుగా మారే క్రమంలో నే యీ 'ముహూర్తం' అనే 'తీరిక చేసుకునే వేళ'ని శుభలగ్నంగా మార్చారు..." యింకా యేవేవో చెప్పబోతుంటే శాస్త్రిగార్ని ఆపేసారు భ్రమరాంబగారు.

"ఆపండి బాబూ ఆపండి! అఖరికి అవధాన్లగారి విజ్ఞానం యిదన్నమాట! మీకో దండం? మీ ముహూర్తానికో దండం..." అనేసి, యింటిలోకి వెళ్లబోతుంటే...

"దండాలు... చాస్త్రిగోరో! దండాలు" అని విన్పించింది.

దండాలు పెట్టినవాడు దశమంత పుర అగ్రహారం రైతు. దశమంతపురం గ్రామం శాస్త్రిగారి క్కాబో యే వియ్యంకుల అగ్రహారం!!

దండాలు అందుకున్న శాస్త్రిగారికి, చిన్న ఉత్తరం గూడా అందించాడా రైతు.

శాస్త్రిగారు ఉత్తరాన్నందుకొని, మనసులో చదువుకొని "ఆఁ!" అన్నారు ఆశ్చర్యంగా

"యేవిటండీ? యేవిటా ఉత్తరం??" ఆతృతగా అడిగారు భ్రమరాంబగారు.

"వియ్యాల వారి ఉత్తరం. పెళ్లి కొడుకు తాలూకు పితామహుల వారు స్వర్గస్థులయ్యారట.



దిన కార్యాలు ఫలానా రోజట! యీ కారణాన పెళ్లి వాయిదా వేయాలి. మళ్లీ ముహూర్తాలవీ చూడాలి. అంత వరకూ, పెళ్లి ప్రయత్నాలు ఆపెయ్యండ"ని రాసారన్నారు శాస్త్రిగారు.

"ఆ !! యిదేవిటండీ యీ ఘోరం? చుట్టాలు పక్కాలు అందరికీ చెప్పేసాం. యిప్పుడు వాయిదా అంటే ఎలాగండీ? యేం ముహూర్తం జూసాడండీ ఆ బుగత?" అని ముహూర్తం చూసిన బుగత మీదకి కోపం వెళ్లగక్క బోయారావిడ.

"బుగతేం చేస్తాడే? తాతలు చనిపోకుండా వుండిపోతారా? ఆ అబ్బాయి తాత వయసెంతను కున్నావ్?? తొంబయి తొమ్మిదేళ్లు. యీ యేడు నెగ్గిస్తే శతాధిక వృద్ధుడని పేపర్లలో పెద్దక్షరాల్తో వెయ్యిస్తా మనేవాడు వియ్యంకుడు..." శాస్త్రి.

"చూసి చూసి... శుభకార్యం చెడగొట్టి చనిపోయాడు గదండీ! అయ్యో కూతురా..."

# సర్ప యుద్ధం

మనుష్యలలో జాతుల మధ్య వైరం కొట్లాటలూ సర్వ సామాన్యమే కాని సాదారణంగా జంతువులు సహ జాతితో సఖ్యంగానే ఉంటాయి కోళ్ళూ గొర్రెలు అబోతులూ కొట్టుకు చచ్చినా ఆ పోట్లాటకు తెర వెనుక సూత్రదారి మానవుడే స్వత హాగా ఆవేశం వచ్చి తమలో తాము కొట్టుకోవడం అరుదుగా జరుగుతుంది ఇటీవల గోవాలో రెండు పాములు బీకర యుద్ధం చేస ట్రాఫిక్‌ని స్తంబింప జేసన సంఘటన ఒకటి జరిగింది ఉత్తర గోవాలోని మపూసా పట్టణం బస్ స్టాండ్ వద్దకి



ఎక్కడి నుంచి వచ్చాయో రెండు పెద్ద పాములు వచ్చాయి వాటిలో ఒకటి పెద్ద నల్ల త్రాచు రెండోది పొడల పాము వచ్చినవి ఊరుకోకుండా బీకరంగా పోరాటం ప్రారంబించాయి దాంతో ఎక్కడెక్కడి జనం పరుగు పరుగున ఎచ్చి ఈ ఉచిత వినోదాన్ని చూస ఆనందించ సాగారు దాంతో వెళ్లాల్సిన బస్సులు వెళ్ళలేదు వస్తున్న వాహనాలు ఆగిపోయాయి ఫలితంగా పెద్ద ట్రాఫిక్ జాం ఏర్పడింది. మూడు గంటల పాటు సాగిన ఈ భీకర యుద్ధంలో చివరకి అవి రెండూ వీరస్వర్గం అలంకరించాయి. జనాన్ని పరుగులు చేయవలసిన పోలీసులు కూడా వచ్చి ఈల ఊదడం కూడా మరిచిపోయి మధ్య మధ్య నోటితో ఈలలు వేస్తూ విడ్డూరం వీక్షించారు.

— కె. ఆర్. కె. మోహన్



అంటూ విచారంగా యింట్లోకి పోయారు బ్రమరాంబగారు

బందు మిత్రులు చనిపోతే సంతాపసూచకంగా విషాదాన్ని తెలియజేస్తారు వినోద కార్యక్రమాల్ని రద్దు చేస్తారు అంతే తప్పా యిలా పెళ్లిళ్ళు గూడా రద్దు చేయాలని లేకపోతే యేదో దోషమన్నీ యే శాస్త్రంలోనూ లేదు తనలో తానే అనుకోసాగారు శాస్త్రిగారు

రైతు అయోమయంగా శాస్త్రివైపు చూస్తూ చేస్త్రిగారో నాకు సెలవిప్పించండ న్నాడు

శాస్త్రిగారు సెలవిచ్చారు

* * * * *

నాన్నా' ఎం బి బి ఎస్ కి విశాఖపట్నంలో జాయిన్ కమ్మని లెటరొచ్చింది పోస్టుమేన్ తెచ్చిన కవరు విప్పి చదివి ఆనందంగా చెప్పింది నూతన'

నాన్న నుండి యే ప్రతిస్పందనా ధ్వనించలేదు

అదేమిటి నాన్నా అలా వున్నారు? నూతన ఆశ్చర్యంగా అడిగింది

యిప్పుడే దశమంతపురం నుండి రైతు వచ్చి వెళ్లాడమ్మా నాన్న

దేనికి నాన్నా? నూతన

కాబోయే మీ మామగారి తండ్రి చనిపోయారట నాన్న

అయ్యో'' యేవిటట కారణం?? వృదాప్యమా? లేకపోతే నూతన మాటల్ని మధ్యలో నే ఆపేస్తూ

నా శ్రాదం' అన్నింటికీ కారణాలు తీస్తావు యేదైతేనేం' ఆ కారణంగా నీ పెళ్లి ఆగిపోయింది అన్నారు చిరాకుగా బ్రమరాంబగారు శాస్త్రిగారు చెప్పలేక పోయిన విషయాన్ని చెప్తూ

అదమ్మా అసలు విషయం నీకు మెడిసన్ సీటు వచ్చినందుకానందించాలో నీ పెళ్లి వాయిదా పడినందుకు విచారించాలో అర్థం కావటంలేదు సరే యింతకీ యేవంటావమ్మా శాస్త్రి

మెడిసన్ చేద్దామనుంది నాన్నా కోరికగా చెప్పింది నూతన

మెడిసన్ అంటే మరో అయిదేళ్ళు గదమ్మా' అంత వరకూ పెళ్లి వాయిదా వేస్తామా శాస్త్రి

ఎలాగూ వారే వాయిదా అన్నారు కద నాన్నా నూతన

వాళ్లంటే చెల్లిపోతుంద టే? పోనీ అంతగా కాదంటే యీ కార్యమేదో అయిపోయాక కార్తీకంలో నన్నా మళ్ళీ ముహూర్తం పెట్టించమా?? చిన్న ఎల్ల దాని నడుగుతారేవిటండీ?

యేవిటి మీ ఆలోచన? పిల్లకి పెళ్లి చెయ్యరా? బర్త మీద కోప్పడింది బ్రమరాంబ

పెళ్లి చేసుకోవలసింది ఎల్లగదుటే ?? శాస్త్రి

చెయ్యవల్సింది మనవే గదా బ్రమరాంబ

మన పెద్దరికాలు ఎల్ల బవిష్యత్తోటి ఆటాడ్డానికా? శాస్త్రి

యిందులో ఆటేముందండీ?'' బ్రమరాంబ

కాదా మరి? యిప్పుడు వాళ్లేమో పెళ్లి వాయిదా అన్నారు అది ఎన్నాళ్లో తెలీదు అమ్మాయికేమో మెడిసన్ సీటు వచ్చింది ఎంతో మంది ఆ సీటు కోసం యెంతో తాపత్రయ పడ్తారు అలాంటి అవకాశం వచ్చినా మనం విడిచిపెట్టేస యిప్పుడో పెళ్లి నిర్ణయిస్తామని చెప్పటం ఎల్ల బవిష్యత్తుతో ఆటలాడ్డం కాదా? శాస్త్రిగారు బాదగానే అన్నారు

ఆ ఎల్ల యెప్పటికైనా పెళ్లి చేసుకోవల్సిందే కదండీ డాక్టర్ చేస యేం ఉద్దరించేస్తాదీ? సాంప్రదాయబద్ధంగా ఈడుకొచ్చిన ఎల్లకు పెళ్లి చేస బరువు దించుకోడానికి ఆలోచించాలి గానీ అవేం మాటలండీ? బ్రమరాంబగారు ఆడఎల్ల తల్లిలా మాట్లాడింది

డాక్టరైతే ఉద్ధరించలేక పోవట మేమిటి? యెంతో మంది రోగులకు చికిత్స చేస సేవ చేస్తుంది ఎందరికో ప్రాణం పోస్తుంది అంతకుమించిన గొప్పతన మేముంటుందీ మానవ జన్మకు? అయినా పస పాప నుండి పెంచి పెద్ద జేసన మనకు యీనాడది బరు వేమిటీ? చాల్చాల్లే అని శాస్త్రిగారు ఆమె వాదనని ఖండించేసారు

తల్లీ దండ్రీ యిద్దరూ యిలా తన గూర్చి వాగ్వివాదాల్లో దిగటం తలా ఓ కోణంలో ఆలోచించటం గమనించిన నూతన తనూ సంబాషణలో పాల్గొంది

మీరిద్దరూ యిలా నా గురించి వాదించుకోవట మేనా? నా అబిప్రాయ మేమిటో అన్నది పరిగణనలోకి తీసుకోరా? అని ప్రశ్నించింది

తల్లీ దండ్రీ యీ ప్రశ్నకు గతుక్కుమన్నారు శాస్త్రిగారు మౌనంగానే వుండి పోయారు బ్రమరాంబ గారు మాత్రం నీ మంచి గూర్చే చర్చిస్తున్నాం గదుటే? యిందులో నిన్ను కనుక్కోడ మేమిటి? పెద్దలం మాకు తెలీదా? మాకా అదికారం లేదా? అని ప్రశ్నించారు

నిజమేనమ్మా' పెద్దలుగా నా మంచి గూర్చే ఆలోచించొచ్చు మీరు గానీ మీతరం ఆలోచన్లకీ యిప్పటి మా ఆలోచనలకీ యెంతో మార్పొచ్చింది యెన్నో మార్పులు యింకా యేమో చెప్పబోతే మద్యలో నే బ్రమరాంబగారడ్డొచ్చి

యేమిటి మార్పొచ్చింది? ఈ కాలం ఎల్లలు పెళ్లి జేసుకోటం మానేసారా? తాళి గట్టించుకోవటం మానేసారా? ఎల్లల్ని కనడం మానేసారా? అత్తవారింటికి వెళ్లడం మానేసారా? యేమిటి మీ తరంలో మార్పొచ్చేసింది? ఆవేశంగా ప్రశ్నించారావిడ

కావచ్చు కానీ ఒకప్పుడు మీలాగా తల్లీదండ్రీ ఆలోచన్లకే తన బవిష్యత్తుని విడిచి పెట్టడం లేదిప్పుడు? స్వేచ్ఛగా తమ బవిష్యత్తు గురించి తామే ఆలోచిస్తున్నారిపుడు దృఢంగా అంది నూతన

యెక్కడే? యెక్కడ?? యెవరు తమ

భవిష్యత్తు తామే ఆలోచిస్తున్నారు? యెక్కడో మీనాన్నగారి లాంటి వారి దగ్గర మీకు సాధ్యమేమో! మిగతా చాలా చోట్ల తల్లీ దండ్రీ పెద్దలూ ఓ సంబంధం చూస్తారు యింత కట్నం పోస్తారు కాళ్ళు కడిగి కన్యాదానం చేస్తారు యివెక్కడ మారిపోయాయి? చెప్పవే! యివి మారిపోయాయంటే మరి పేపర్ల నిండా కట్నం చావులూ అత్తారి ఆరడి మరణాలు ఎందుకుంటాయి? చెప్పు చెప్పవే అని ఆవేశంగా అన్నారు భ్రమరాంబ గారు

శాస్త్రి గారు ఆమె వాదనకు విస్తుపోయారు నూతన ఆశ్చర్య పోయింది తల్లి యింత వాస్తవ పరిశీలనతో ఆలోచిస్తుందా అని!

కూతురు జవాబు చెప్పక పోవటంతో భ్రమరాంబ గారు ఆవేశం తగ్గించుకొని సాంత్వన స్వరంతో యేదో యువకావేశంలో మారిపోయింది లోకం అనుకొని నీలాగే కొంత మంది స్వేచ్ఛ వచ్చేసిందనుకుంటారు కానీ అదంత తేలిక కాదమ్మా స్త్రీకి యీ లోకం అనేకాటంకాలు పెట్టింది యీ లోకాన్ని నీకంటే యెన్నో యేళ్ళ ముందు నుండీ చూస్తున్న మేము మా అనుభవంతో నీకు మంచిదారి చూడ్డంలో తప్పులేదమ్మా తప్పంటావా చెప్పు ? అని గూడా అడిగారు ఆఖరికి

తల్లి ఆఖరి మాటతో నూతన బాధపడూ్త లేదమ్మా అలా ఎప్పటికీ అన్లేను మీరు తల్లీ దండ్రీ కావటం నా అదృష్టంగా బావిస్తాను అంది

అప్పటికి శాస్త్రిగారు కల్పించుకుంటూ మీ అమ్మ మాటలకు బయపడకమ్మా సాంప్రదాయం మీద మక్కువెక్కువయిన వారు కొత్తదనాన్ని కోరుకోరు కొత్తదనం దారిలో ఎదురయ్యే కష్టాలకు బెదిరిపోయి కొత్త ఊసెత్తరు ఆమె సంగతి వదిలెయ్ నిన్ను నూతన గా పెంచింది సనాతనంగా బ్రతకమని కాదమ్మా యిప్పుడు నీకేమి చెయ్యాలన్పిస్తే అదే చేయి నీ యిష్టమే మేము అమలు చేస్తాం అని తేల్చి చెప్పారు

నాకేమన్పిస్తోందంటే యిప్పటి కెలాగూ సంబంధం నిర్ణయం చేసారు యెలాగో అది వాయిదా పడింది ఎన్నాళ్ళో తెలీదు అన్నాళ్ళూ ఖాళీగా వుండే బదులు మెడిసన్‌లో చేరతాను పెళ్ళి తేదీ నిర్ణయమైతే వారు నేను చదవటానికి ఒప్పుకోకపోతే అప్పుడాలోచిద్దాం అంతవరకూ మీ కభ్యంతరం లేదుకదా? అనడిగింది నూతన

మాకేమీ అభ్యంతరం లేదు అలాగే చేద్దాం యేఁవంటావే? అనడిగారు బార్యను శాస్త్రిగారు

ఆఁ! ఆఁ! పెళ్ళికి సిద్ధమయి చదువుతానంటే నా కభ్యంతరం లేదు అన్నారామె!

అలా ఆ సమస్య ఆ నాటికి ముగిసింది

* * * * * * *

ఒక్కొక్కరి బ్రతుకులో ఒక్కో సమస్య ముగిసినట్లే ముగిసి మళ్ళీ మరో సమస్య రూపమెత్తుతుంది! నూతన బ్రతుకులోనూ అలాగే జరిగింది

శాస్త్రిగారు దశమంత పురం సంబంధం వారితో మాట్లాడగా మరో రెండేళ్ళ దాకా కుదర దన్నారు ఆ రెండేళ్ళూ నూతన మెడిసన్ చదువు సాగించింది యీ రెండేళ్ళలో అపుడపుడూ కాబోయే పెళ్ళి కొడుకు నూతన కోసం హాస్టల్‌కు రాకపోకలు చేసేవాడు యిలా అతను రావటాన్ని నూతన యిష్టపడేది కాదు తన అయిష్టతను ఓసారి తెల్పింది కూడా దానికా కాబోయే పెళ్ళి కొడుకు తేలిగ్గా నవ్వేస్తూ చూడు నూతనా! నువ్వు నా బార్యవు బార్య కోసం బర్త రావటం సహజం యిందులో నలుగురూ అనుకోవటాని కేముంది? అనేవాడు

పెళ్ళికాక ముందే బర్తగా ఊహించటానికీ అతని వెంట తిరగటానికీ యే కుతూహలమూ నూతనలో కలిగేది కాదు రెండేళ్ళు యిలా గడిచాయి మూడో యేడాది పెళ్ళి ముహూర్తం నిర్ణయ మయ్యింది పెళ్ళి మరో పది రోజు లుందనగా ఓనాడు బలవంతమ్మీద సినిమాకు తీసుకెళ్ళాడు పెళ్ళికొడుకు నూతనను సినిమాహాల్లో అభ్యంతరకరంగా ప్రవర్తించబోతే మారు మాట్లాడకుండా లేచి వచ్చేసింది హాస్టల్‌కి! యిక అక్కడ్నించీ అతన్ని అసభ్యకర వ్యక్తిగా మనసులో ముద్రించుకుందే తప్ప యే అనుబంధాన్నీ రూపొందించుకోలేదు

మనసులో యీ ముద్రపడిన రోజు రాత్రే పెళ్ళి కొడుకు లాడ్జిలో హత్య చేయబడ్డాడు బంధు బలగం అంతా విశాఖ విచ్చేశారు తల్లీ దండ్రీతో తానూ హత్య జరిగిన లాడ్జికి వెళ్ళింది ఎవరో హతుడ్ని చూసినట్లుగా చూసిందే తప్పా తన కాబోయే భర్త మరణించినపుడు కలగాల్సిన యే వేదనా నూతనలో కలుగ లేదు యీ సంఘటనకు తల్లడిల్లిన తల్లీ దండ్రిని తెల్ల కోటూ నల్ల స్టెతస్కోపుతో నూతనంగా కన్పించే నూతన ఓదార్చి యింటికి సాగనంపి తను హాస్టల్ చేరింది

పెళ్ళికొడుకు తాత మరణంతో వాయిదాపడ్డ పెళ్ళి సమస్యకు మెడిసన్ చదువు తాత్కాలిక పరిష్కారమైతే నేడు పెళ్ళి కొడుకు మరణంతో మెడిసన్ పూర్తి చేయటమే అవసర మైంది

మరో రెండేళ్ళు గడిచాయి భ్రమరాంబగారు నూతన కోసం సంబందాలకై ప్రయత్నాలు చేస్తూనే వున్నారు అంతా నూతన జాతకం మంచిది కాదన్నారు ఆమెను పెళ్ళి చేసుకుంటే అశుభమే జరుగుతుం దన్నారు ఎళ్ళిళ్ళ పేరయ్యలు శాస్త్రి గారింటి వైపే రావటం మానుకున్నారు


భ్రమరాంబగారు ఆందోళనపడూ్త చూసారా! అన్యాయం! ఆ అబ్బాయి లాడ్జీలంట యే తప్పుడు పనులో చేయటాన ఎవరో చంపితే చచ్చాడా! మన పిల్ల నెత్తినేమో నష్టజాతకురాలని ముద్రేసింది

—పెద్దల చమత్కారాలు—

## ధర్మపత్ని

కర్నాటక సంగీత విద్వాంసులు మహారాజపురం విశ్వనాధయ్యర్ గారికి దేశమంతటా శిష్యులున్నారు ఒకసారి అయన ఏ ఊళ్ళోనో కచేరి చేసి అదరా బాదరా రైలెక్కారు సగం దూరం వచ్చాక ఆయన ఆరోగ్యం దెబ్బతింది వెళ్ళాల్సిన ఊరు రాకుండానే మధ్యలోనే దిగిపోయారు శిష్యులందరూ పోగై అయనను ఆస్పత్రిలో చేర్చారు డాక్టర్లూ నర్సులూ కూడా అయనకు భక్తితో వైద్యం చేశారు చీటికీ మాటికీ అయనను డిస్టర్బ్ చెయ్యకండి ఎవరినీ లోపలకు రానివ్వకండి అని డాక్టర్లు హెచ్చరించారు నర్సులూ అయాలూ సరేనని తలలాడించారు

మహారాజపురం వారికి ఆరోగ్యం బాగాలేదన్న సంగతి ఆయన సతీమణికి తెలియ బరిచారు ఆవిడ కంగారుపడుతూ రొప్పుతూ రోసూ్త రెప్పల్ని దాటి వస్తున్న కన్నీళ్ళను అపుకుంటూ అర్ధరాత్రివేళ రైలుదిగి ఆస్పత్రి వెతుక్కుంటూ వెళ్ళింది గేటు ముందరి గూర్ఖాలు ఆవిడ్ని ఆపేశారు నర్సులూ



ఆయాలూ అడ్డుతగిలారు అప్పుడు ఆవిడ నేను ఆయన దర్మపత్నిని ఆయనకు ఆరోగ్యం బాగాలేదని తెలిసి కబురందితే వచ్చాను అంది

ఆవిడ్ని అక్కడే వుండమని హెడ్ నర్స్ లోపలికి వెళ్ళి విశ్వనాదయ్యర్‌తో ఈ సంగతి చెప్పింది

ప్రవేశపెట్టమన్నాడాయన

ఆవిడ తీరా లోపలికి వచ్చాక నాన్సెన్స్ ఈవిడ నా దర్మపత్ని కానేకాదు పొమ్మన్నాడు అక్కడున్న వాళ్ళందరూ ఆమెకేసి చూశారు ఆవిడకూ నోట మాట రాలేదు

ఈవిడేం దర్మపత్నండీ! ఏనాడైనా ఎప్పుడైనా కచేరి చేసి ఇంటికి వెళ్ళాక ముందు చొక్కా జేబులు వెతక్కుండా విస్తట్లో అన్నం పెట్టిందా? ఈవిడకంటే మా వూళ్ళో పూటకూళ్ళమ్మ నయం. నిజానికి ధర్మంగా వచ్చిన పత్నులు చాలామంది వున్నారు నాకు వాళ్ళెవరైనా వచ్చారేమోనని ఆశపడ్డాను అని నవ్వుతూ భార్యని కూర్చోమని సైగ చేశారు.

ఆ మాటకు అక్కడ వున్న వాళ్ళందరూ పెద్దగా నవ్వారు.

ప్రముఖుల హాస్యం పట్టు జలతారులా వుంటుంది

—ప్రయాగ

# తెల్ల మచ్చలు



ఇటీవలనే కనుగొన్న మా ఔషధాన్ని పై పూతగా వాడినట్లయితే 3 రోజులలో తెల్లమచ్చలు రంగు మారతాయి క్రమేపి చర్మం మామూలు రంగుకి వస్తుంది చికిత్స కోసం పూర్తి వివరాలు వ్రాయండి

SHYAM AYURVED BHAVAN (AP)
P O KATRI SARAI (GAYA)

# విజయ షోరూమ్

జె డి హాస్పటల్ రోడ్ గవర్నరుపేట
విజయవాడ-2 ఫోన్ 77142

వివాహాది శుభకార్యములకు వలయు
అన్నిరకముల ఫ్యాన్సీ వస్త్రములకు
వెంకటగిరి వగైరా అసలు పెండిజరీ
చీరెలకు దయచేయండి.

## తెల్ల మచ్చలు

JUGAL KISHORVAID (NO55)
PO KATRISARAI (GAYA)

## తెల్ల జుట్టు

NASHIM DAWAKHANA (NO55)
PO KATRISARAI (GAYA)

# ఆంధ్రపత్రిక

చదవండి!

చదివించండి!


## ఆకాశంలో సగం

లోకం! యిప్పుడెలాగండీ? యీ లోకం సంగతి తెలిసే చదువూ వద్దూ యేమీవద్దు యెలాగో ఆ ఎళ్ళి జరిపించండన్నాను అని విచారిం వేరు

యిప్పుడా చదువు మూలానే అది ప్రశాంతంగా అక్కడ వుండ గలుగుతోంది లేన్నాడు యీ పల్లెటూరిలో వుంటూ యీ అపవాదుని భరిస్తూ యెంత బాధపడేది? అయిందేదో అయ్యింది యిక దాని పెళ్ళి గూర్చి విచారించకు నాకు తెలీకుండా సంబందాల కోసం యే ప్రయత్నమూ చేయకు అని తెగేసి చెప్పారు శాస్త్రిగారు

భ్రమరాంబగారు శాస్త్రిగారి వైఖరికి ఆశ్చర్య పోయారు సరే! ఆ చదువూ యీ యేడాదితో అయిపోతుంది గదా అప్పుడు చూడొచ్చులే అని ఊరుకున్నారామె!

అలా ఊరుకున్న కొన్నాళ్ళకు నూతన నుండి ఓ ఉత్తరమొచ్చింది

శాస్త్రిగారు కవరు విప్పారు సంబోధనాత్మక పదాలొదిలేస్తే అందులో యిలా వుంది

ఈ మార్చితో నా హౌస్ సర్జన్ పూర్తవుతుంది తర్వాత మన ఊరొచ్చేస్తాను యిన్నాళ్ళ శ్రమకూ ఫలితం లబించ బోతోంది అన్న ఆనందకర విషయం మీకు తెలియ జేయకుండా వుండలేను దాంతో బాటుగా మరో ముఖ్య విషయం

గత యేడాది కాలం నుండీ ఒక వ్యక్తితో పరిచయ మయ్యింది ఆ పరిచయం స్నేహంగానూ ఆ స్నేహం అందరూ అనుమతిస్తే వివాహబంధంగా మల్చుకోవా లనుకుంటున్నాం ఆయన పేరు ఆనందరావు వృత్తి జర్నలిజం

ఓసారి మా మెడికల్ కాలేజీ విద్యార్థుల సమ్మె సందర్భంగా పత్రికాఫీసు నుండి వార్తా సేకరణ కోసం వచ్చిన అతనితో మొదటిసారిగా పరిచయ మైంది సమ్మెకు నేను నాయకత్వం వహిస్తున్నాను ఆ సమ్మెకాల మంతా ఆయన రోజూ కలిసే వాడు సమ్మె ముగిసింది తర్వాత అడపాదడపా అక్కడక్కడా ఎదురయ్యే వాడు అనేక విషయాలు మాట్లాడుకొనే వాళ్ళం ఆయనదీ మన ప్రాంతమే! అన్నట్లు అయనే మాటల సందర్భంలో చెప్పాడు కులం గూర్చి తాము నియోగులమంటూ! నా కయితే యీ పట్టింపు లేదు అదలా వుంచండి నేనింకా మా మధ్య సంబందానికి యే నిర్వచనమూ యివ్వలేదు ఓసారి ఆయనే పెళ్ళి ప్రసక్తి తెచ్చాడు నాకూ ఏ అభ్యంతరమూ కన్పించ లేదు రచయిత విశాల ప్రపంచంతో సంబంధం గల జర్నలిస్టు కొన్నాళ్ళుగా నన్నెరిగిన వాడూ గనక భవిష్యత్తు బాగుంటుందనే ఆలోచనతో నేనూ ఒప్పుకున్నాను

అయనా వారి తల్లీ దండ్రీ మన యింటికి వచ్చే బుధవారం వస్తారు అన్ని విషయాలూ మాట్లాడు తారు మీరూ ఆలోచించి మీ అభిప్రాయాన్ని తెల్పండి ఆ రోజు నాటికి నేను రాలేను యిక్కడ నాకు పరీక్షలున్నాయి

నమస్సులతో
మీ
నూతన

యీ ఉత్తరం అప్పటికి అయిదోసారి మనసులో చదువుకున్న శాస్త్రిగారు ఆరోసారి భ్రమరాంబ గారి వద్ద బయటకు చదివి విన్పించారు నూతన పెళ్ళి ఓ సమస్యగా ఘనీభవించిన వారి హృదయాల్లో యీ ఉత్తరం ఆశల జలాశయాల్ని చిత్రణ జేసింది

* * * * * * *

అమ్మా! అమ్మా! డాక్టరమ్మా అర్ధరాత్రి వేళ ఎవరో తలుపు గట్టిగా తట్టారు డాక్టరమ్మ వీధి గుమ్మం లైటు స్విచ్చి వేసి ఎవరూ? అంటూ తలుపు తీసి వచ్చింది

ఎవరోనమ్మా! మెడలో గుడ్డ సంచీ పేపర్లూ వున్నాయి బాగా చదువుకున్న కుర్రోడిలాగే వున్నాడు సమితాపీసు రోడ్డు పక్క సందులోని చెరువు గట్టు మీద పడున్నాడు తల మీద గాయం రక్తం కారుతోంది ఆ గట్టు మీదగా పోతుంటే కన్పించాడు తీసుకొచ్చాం అని చెప్పారు

హాస్పటల్‌కి పట్టుకు పదండి అని చెప్పి లోనకెళ్ళి మొహం కడుక్కుని అవసర సరంజామాతో బయల్దేరింది శేఖర్‌ని లేపాలా వద్దా అని ఆలోచించి అవసరమైతే ఎలిపించ వచ్చని బయలు దేరింది

హాస్పటల్‌లో పేషంట్ని చూ క్షణకాలం షాక్ తింది పేషంట్ సన్నగా బాదతో మూలుతున్నాడు డాక్టరమ్మ గూడా చిన్నగా గొణిగింది అది ఎవరికీ విన్పించ లేదు


చక చకా పేషెంట్ గాయాల్ని చెక్ చేసింది తలమీద బాగా గాయమైంది రక్త స్రావం ఆగటం లేదు పేషెంట్ బలహీనంగా మూల్గుతున్నాడు రక్తం అవసరం పడేట్లు వుంది వెంటనే కాంపౌండర్‌ను ఎలిచి డాక్టర్ శేఖర్‌ని ఎలుచుకు రమ్మని పంపించింది యిద్దరూ కలిసి అవసర వైద్య సదుపాయమంతా కలిగించారు మొత్తానికి తెల్లవారు ఝామకి యిక పేషెంట్‌కి ప్రమాదం లేదు అనే ధైర్యం కలిగాక డాక్టరమ్మ యింటికి చేరింది

తెల్లగా వెలుగు రేఖలు విచ్చుకుంటున్నాయి ఆనందరావు ఆస్పత్రి బెడ్ మీద కళ్ళు విప్పాడు తల బరువుగా బాదగా వుంది అవసరమైన వార్తా సేకరణకు సిటీ నుండి యీ బస్తీకి రహస్యంగా వచ్చిన తనని ఎవరో అటకాయించి తలమీద కొట్టటం గుర్తొచ్చి అబ్బా! అన్నాడు బాధగా!

తెలివొచ్చిందా? ఎలా వుంది మీకిపుడు? అడిగారు డా శేఖర్ వచ్చి

ఫరవాలేదు డాక్టర్ నౌ ఐ యామ్ ఆల్‌రైట్ నేనెలా వచ్చానిక్కడికి! ఆ చెరువు క్రింద ఎవరో కొట్టారు చచ్చిపోయా ననుకొన్నాను నన్ను మీరు రక్షించారు అని చేతులెత్తి మొక్కాడు

# పరీక్ష పోతే అంతా పోతుందా?




"ఆశావాది చూసేది ముళ్ళనుకాదు, గులాబీని
నిరాశావాది చూసేది ముళ్ళనే, కాదు గులాబీని"

– ఇవి ఖలీల్ జిబ్రాన్‌కి సి.నా.రె తెలుగు మాటలు. అనుకోవటం – సాధించటం ఉత్తముని లక్షణాలే. ఆశ మానవ జీవితానికి శ్వాస అన్నది నిజమే. అందని దానికోసం కూడా ఆశించి ప్రయత్నించటంలో దోషంలేదు. అయితే, చిక్కు ఎక్కడుంది? ఆశ ఫలించనప్పుడు, అనుకొన్నది సాధించలేనప్పుడు నిరాశను కౌగలించుకోవటంలోనే చిక్కువుంది. నిప్పులో కాలిస్తేనే బంగారానికి వన్నెగదా! కష్టాలకు ఎదురొడ్డి స్థైర్యంగా నిలబడకలిగితేనే సుఖం లభిస్తుంది.

ఇంతకీ ఎందుకంత ఈ వివరణ అంటే – పరీక్షా ఫలితాలపై నిరాశా నిస్పృహలకు గురయ్యే విద్యార్థినీ విద్యార్థుల గురించే. పదవ తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాలు వెలువడ్డాయి. త్వరలో ఎంట్రన్స్ పరీక్షలు జరగటం – ఫలితాలు వెలువడటం సాధారణ విషయమే! అయితే పరీక్షా ఫలితాలు అనుకొన్నట్టు లేకపోతే విద్యార్థినీ విద్యార్థులు న్యూనతా భావాన్ని పెంపొందించుకొంటారు. వివిధ ఉద్యోగాలకి జరిగే పరీక్షల ఫలితాలు కూడా యువతీ యువకుల్ని నిర్వీర్యుల్ని చేస్తాయి. వాళ్ళు నిరాశానిస్పృహలకు లోనవుతుంటారు. కొందరు ఆత్మహత్యకు పాల్పడతారు. మనోదౌర్బల్యానికి ఈ చర్యలు ఉదాహరణలవుతాయి.

కొందరు మార్కులు తక్కువ వస్తే బాధపడతారు. మరికొందరు ఎక్కువ మార్కులు వచ్చినా – యితరులకంటె తక్కువ వచ్చినందుకు మథనపడుతూంటారు. ర్యాంకు రానందుకు కొందరు – తప్పినందుకు యింకొందరు – అనుకొన్నవిధంగా మార్కులు రానందుకు మరి కొందరు వ్యధచెందుతూంటారు. జీవితం యిక వ్యర్థం అని భావిస్తుంటారు. పరీక్ష తప్పినా, తమ అంచనా ప్రకారం ఫలితాలు లేకున్నా అసమర్థులమనీ, చదువురాని మొద్దులమనీ భావిస్తూంటారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా ఆ విధమైన భావన కలిగేలా ప్రవర్తిస్తారు.

అసలు పరీక్షా విధానం సమర్థనీయమా? ప్రస్తుత విద్యావిధానమే లోపభూయిష్టంగా వున్నప్పుడు పరీక్షా విధానం శాస్త్రీయంగా ఎలా వుంటుంది? బండెడంత సిలబస్ ప్రవేశపెట్టి అందులోంచి ఆ సమయానికి నచ్చినవి – తోచినవి 'లాటరీ'గా ప్రశ్నలు తయారుచేసి పరీక్ష నిర్వహించటం సహేతుకమా? సంవత్సరం అంతా చదివినదానిని రెండు గంటలలో పరీక్షించి ప్రతిభను పసికడతారా? ఆ సమయానికి గుర్తుకు వస్తే బాగా రాస్తారు – లేకపోతే అంతే సంగతులు. ఈ పరీక్షలు జ్ఞాపకశక్తికేగాని విజ్ఞానానికి మాత్రంకాదుగదా! పరీక్షలలో జరిగే అవకతవకలకు విద్యార్థుల 'తెలివి' బలి కావల్సిందేమరి! శతకోటి లొసుగులు ప్రశ్నపత్రాలలో వుంటాయి – సమాధాన పత్రాలు దిద్దటంలో కూడా దాష్టీకం [illegible] – 'రివాల్యుయేషన్'కి విద్యార్థికి హక్కులేదా? [illegible] వాల్యుయేషన్ తర్వాత కంప్యూటర్ సంబంధిత ఉద్యోగి నిర్లక్ష్యంవల్ల కూడ ఎడమైతే 'పొరపాటు' 'లోపం' అనటం జరుగుతుంది. పాఠ్యపుస్తకాల కొరత – ఉపాధ్యాయుల కొరత – విద్యాబోధన కొరత – పరీక్షల్లో విద్యుత్ కోత – పైగా విద్యార్థుల గుండెకోత! ఇవన్నీ రాబోవు యుగం దూతలకు అగ్నిపరీక్షలు కావా?

ఇంత అపసవ్యంగా, అవలక్షణంగా, అక్రమంగా పాటింపబడుతున్న విద్యావిధానంలో – పరీక్షా పద్ధతిలో పరీక్షా ఫలితాలు తారుమారు అయితే కలతపడకండి. "చదువుగతి యింతే..." అనుకొని కలతపడకూడదు – నెక్స్ట్ టైమ్ బెటర్‌లక్ అనుకోవాలి. మరింత కష్టపడాలి.

– ద్వా. నా. శాస్త్రి

**ఫలితానికి అధ్యాపకుని ఊరట!**

ఆనందరావు!

"నో.... నో, నేను కాదు– మిమ్మల్ని కాపాడిన వారు డాక్టర్ నూతన."

"డాక్టర్ నూతన!?" ఆశ్చర్యమూ, ప్రశ్నా ధ్వనించాయి ఆనంద్ గొంతులో.

"యే నూతన?" మళ్ళీ ప్రశ్నించాడు.

అప్పుడే వచ్చిన నూతన–

"ఎస్, ఈ నూతనే డాక్టర్ నూతన. యే నూతన జాతకం మంచిది కాదనీ, పెళ్ళి జేసుకుంటే భర్తకి ప్రాణగండమనీ లోకం ప్రచారం చేస్తే– ఆ మాటలు మీరూ నమ్మి ఎవర్నైతే వొదులుకున్నారో.... ఆ నూతనే.... యీ డాక్టర్ నూతన.

మీరు జర్నలిస్టనీ, ప్రపంచాన్ని హేతువాదంతో పరిశీలిస్తారనీ నమ్మి మిమ్మల్ని నా జీవితంలోకి ఆహ్వానించాను. కానీ మీరు నన్ను మోస గించారు......" యింకా యేదో అనబోతోంది ఉద్వేగంతో.

"తనూ..." అని పిల్చాడు ఆనంద్.

"నో– అలా పిలువొద్దు. అలా పిల్చే అర్హత లేదు మీకు." నిష్కర్షగా చెప్పింది నూతన.

"నన్ను క్షమించి... ఆ అర్హత మళ్ళీ కల్పించమని అడుగు తున్నాను. ఒకప్పుడు మూఢనమ్మకాల శాస్త్రం, లోకం– నీ మూలంగా నాకు ప్రాణగండం వుందంటే గ్రుడ్డిగా నమ్మి నీకు దూరమయ్యాను. కానీ, కానీ.... యిప్పుడు నువ్వే నా ప్రాణాన్ని కాపాడావ్. నన్ను రక్షించావ్. నన్ను క్షమిస్తే.... యిక ఎప్పటికీ నీకు దూరం కాను. నన్ను క్షమించు నూతనా...." ప్రాధేయ పడసాగాడు ఆనంద్.

"సారీ... మిస్టర్ ఆనంద్. 'క్షమించు' అన్న ఒక్క పదంతో జరిగిన ఘోరాన్నంతా తుడిచేయలేం.

నా పెళ్ళి ఓ సమస్యగా ఘనీభవించి, నీవు దూరమయ్యాక, మా తల్లీ దండ్రీ పడ్డ వేదన.... యే వైద్యానికీ లొంగలేదు.

అప్పుడు–

నిజమైన మిత్రుడిగా, తోడుగా హస్తాన్ని అందించి కలిసొచ్చిన ఈ డాక్టర్ శేఖర్.... నా భర్త. మాకో కొడుకు కూడా! అంతా క్షేమంగా వున్నాం– యే గండమూ లేకుండా!

ఆడదంటే ఆకాశంలో సగం– అని ఆలోచించు ఆనంద్. అపవాదుకీ, అపనిందలకీ బలి చేస్తూ "అరిటాకు"గా భావించొద్దు...." అని నూతన చెప్తోంటే ఆనంద్ తల దించుకున్నాడు.